క్లుప్తంగా

గణిత శాస్త్ర మెళకువలపై జాతీయ సదస్సు



మాట్లాడుతున్న టీటీడీ డీఈవో భాస్కర్‌రెడ్డి

తిరుపతి సిటీ : జాతీయ సంస్కృత వర్సిటీ గణితశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో హ్యాండ్స్ ఆన్ ఎక్స్‌పీరియన్స్ ఇన్ మ్యాథ్‌మ్యాటికల్ టెక్నిక్స్ అండ్ కాంపిటేషనల్ టూల్స్ అనే అంశంపై సోమవారం జాతీయ సదస్సు నిర్వహించారు. ఇందులో టీటీడీ డీఈవో భాస్కర్‌రెడ్డి ప్రసంగించారు. గణిత శాస్త్రంలోని మెళకువలు విద్యార్థులకు అవసరమని, ఇలాంటి సదస్సులు వారి మెదడుకు పదను పెడతాయన్నారు. అనంతరం ఆయన ఫండమెంటల్ కాన్సెప్ట్ ఆఫ్ ఫ్లూయిడ్ డైనమిక్స్, ఫార్మలేషన్ త్రూ మ్యాట్ లాబ్ సాఫ్ట్‌వేర్‌పై పలు అంశాలను వివరించారు. సదస్సులో ఖరగ్‌పూర్ ఐఐటీ ప్రొఫెసర్ పీవీఎస్ఎన్ మూర్తి, పీవీ సుందర్, వీ రమేష్ బాబు, వర్సిటీ రిజిస్ట్రార్ రమాశ్రీ పాల్గొన్నారు.

చీర్ల కిరణ్‌కు టీటీడీ ఉద్యోగుల సన్మానం



తిరుపతి(అలిపిరి): ఆంధ్రప్రదేశ్ సీపీఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అసోసియేట్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన టీటీడీ ఉద్యోగుల సంక్షేమ సంఘ అధ్యక్షుడు చీర్ల కిరణ్‌ను ఉద్యోగులు గజమాలతో సత్కరించారు. ఆయన ఉద్యోగుల సంక్షేమానికి చేస్తున్న కృషిని కొనియాడారు.

మార్చి 9 నుంచి తొండమాన్‌పురం వెంకన్న బ్రహ్మోత్సవాలు

తిరుపతి(అలిపిరి): శ్రీకాళహస్తి మండలం తొండమాన్‌పురంలో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో మార్చి 9 నుంచి 17వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్టు టీటీడీ ఈవో ఏవీ ధర్మారెడ్డి తెలిపారు. మార్చి 8వ తేదీ సాయంత్రం 6 గంటలకు అంకురార్పణ, 9న ఉదయం 7 నుంచి 8 గంటల మధ్య ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. రాత్రి శేష వాహన సేవ నిర్వహిస్తారు. రోజూ రాత్రి 7 నుంచి 8.30 గంటల వరకు వాహన సేవలు ఉంటాయని పేర్కొన్నారు. మార్చి 10న హంస వాహనం, 11న సింహ వాహనం, 12న హనుమంత వాహనం, 13న సాయంత్రం కల్యాణోత్సవం, రాత్రి గరుడ సేవ, 14న గజ వాహనం, 15న చంద్రప్రభ వాహనం, 16న ఉదయం తిరుచ్చి, రాత్రి అశ్వ వాహన సేవలు ఉంటాయని వెల్లడించారు. 17న ఉదయం 9 నుంచి 11 గంటల వరకు చక్రస్నానం, సాయంత్రం 6.30 నుంచి రాత్రి 8 గంటల వరకు ధ్వజావరోహణం నిర్వహిస్తామన్నారు. 18వ తేదీ సాయంత్రం 5.30 గంటలకు పుష్పయాగం ఉంటుందని చెప్పారు.

వేడుకగా ఛత్రపతి శివాజీ మహరాజ్ శోభాయాత్ర



శోభాయాత్రలో మరాఠ సేవా సంఘం ప్రతినిధులు

తిరుపతి కల్చరల్: ఛత్రపతి శివాజీ మహారాజ్ మరాఠ సేవా సంఘం ఆధ్వర్యంలో సోమవా రం ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి నగరంలో శివాజీ మహారాజ్ చిత్రపటంతో శోభాయాత్ర చేపట్టారు. రామచంద్ర పుష్కరిణి నుంచి ప్రారంభమైన శోభాయాత్ర ఎన్‌టీఆర్ సర్కిల్, ప్రకాశం రోడ్డు, నాలుగు కాళ్ల మండపం, పాత మున్సిపల్ ఆఫీస్, వీవీ మహల్ రోడ్డు, రామకృష్ణ డీలక్స్ మీదుగా తిరిగి రామచంద్ర పుష్కరిణి వరకు సాగింది. పిల్లలు శివాజీ వేషధారణలో ఆకట్టుకున్నారు. అసోసియేషన్ గౌరవ సలహాదారుడు ఎస్.వెంకట్రావు, అధ్యక్షుడు ఎం.మదన, కార్యదర్శి జాజం సుబ్రమణ్యం, ఉపాధ్యక్షుడు ఎస్.శ్రీనివాసరావు, కోశాధికారి యోగేశ్వర్‌రావు, మరాఠ వెంకట సోమాజీ రావు, ఎస్.ఎర్రమరావు, హరిణి, చంద్రశేఖర్‌రావు, హేమంత్ రావు పాల్గొన్నారు.

చార్టర్డ్ అకౌంటెంట్ తిరుపతి శాఖ అధ్యక్షుడిగా రవీంద్రరెడ్డి



చార్టర్డ్ అకౌంటెంట్ తిరుపతి శాఖ కమిటీ సభ్యులు

తిరుపతి కల్చరల్: అఖిల భారత చార్టర్డ్ అకౌంటెంట్ తిరుపతి శాఖ అధ్యక్షుడిగా జి.రవీంద్రరెడ్డి, ఉపాధ్యక్షుడిగా బీవీ.మధుసూదన్ బాబు, కార్యదర్శిగా ఎం.సింహాద్రి నాయుడు, కోశాధికారిగా బాలాజీ కామిశెట్టి నియమితులయ్యారు. వారు సోమవారం బాలాజీ కాలనీలోని తిరుపతి శాఖ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఆ శాఖ పూర్వ అధ్యక్షుడు సి.జగదీష్‌కృష్ణ, సి.నరసింహులు, ఎక్స్ అఫిషియో సభ్యుడు ఆర్.చెంగల్‌రెడ్డి పాల్గొన్నారు.

భూమన అభినయ్‌రెడ్డికి మద్దతు తెలుపుతున్న మహిళలు, మాట్లాడుతున్న డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి





జగనన్నతోనే పేదల అభ్యున్నతి

- తిరుపతిలో చేసిన అభివృద్ధిని చూసి ఆదరించండి
- ఆత్మీయ సమావేశాల్లో భూమన అభినయ్‌రెడ్డి

తిరుపతి మంగళం : రానున్న ఎన్నికల్లో వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి ఓట్లు వేసి అధికారంలోకి తీసుకొస్తేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని డిప్యూటీ మేయర్, వైఎస్సార్ సీపీ తిరుపతి సమన్వయకర్త భూమన అభినయ్‌రెడ్డి తెలిపారు. ఆయన సోమవారం తిరుపతి 35వ డివిజన్‌లో మహిళలు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ఆయనకు మహిళలు హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుత రాష్ట్రంలో జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి, తిరుపతి నగరంలో జరిగిన అభివృద్ధిని చూసి రానున్న ఎన్నికల్లో ఓట్లు వేసి ఆదరించాలని కోరారు. గత ప్రభుత్వాలు తిరుపతి అభివృద్ధిని పూర్తిగా విస్మరించాయన్నారు. జగనన్న ప్రభుత్వం హయాంలో తిరుపతి నగరంలో 18 మాస్టర్ ప్లాన్ రోడ్లు నిర్మించి వాహనదారులకు ట్రాఫిక్ కష్టాలను తప్పించామన్నారు. హైదరాబాద్‌కు ట్యాంక్ బండ్ ఎలాగో తిరుపతిలో వినాయకసాగర్‌ను తీర్చిదిద్దినట్టు పేర్కొన్నారు. తద్వారా నగర ప్రజలకు ఆహ్లాదాన్ని పంచుతున్నామన్నారు. దశాబ్దాలుగా పరిష్కారానికి నోచుకోక అవస్థలు పడుతున్న 22ఏను రద్దు చేయించి వేలాది కుటుంబాల్లో వెలుగులు నింపామన్నారు. తిరుపతిని క్రైం ఫ్రీ సిటీగా మార్చేందుకు అనేక చర్యలు చేపట్టామన్నారు. ప్రపంచ నలుమూలల నుంచి వచ్చే శ్రీవారి భక్తులు సైతం ఆశ్చర్యపోయేలా తిరుపతిని పరిశుభ్ర నగరంగా తీర్చిదిద్దనున్నట్లు చెప్పారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థిని ఆశీర్వదించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకుందాం



భూమన అభినయ్‌రెడ్డికి ఏపీఎన్‌జీవో డైరీని అందజేస్తున్న నైనారు వరప్రసాద్ మిత్రబృందం

తిరుపతి తుడా: పేద ప్రజల అభ్యున్నతి కోసం నిరంతం కృషి చేస్తున్న సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని నెహ్రూ మున్సిపల్ హైస్కూల్ పూర్వ విద్యార్థులు తెలిపారు. తిరుపతి నగరంలోని అంబేడ్కర్ భవనంలో సోమవారం ఎన్‌జీవోఎస్ వైస్ ప్రెసిడెంట్, రుయా ఆసుపత్రి నైనార్ వరప్రసాద్ ఆధ్వర్యంలో 1989–90 సంవత్సరాల విద్యార్థులతో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశంలో వైఎస్సార్‌సీపీ తిరుపతి నియోజకవర్గ సమన్వయకర్త, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నైనారు వరప్రసాద్ మాట్లాడుతూ నాలుగున్నరేళ్లలో తిరుపతిలో జరిగిన అభివృద్ధిని తాను ఎప్పుడూ చూడలేదన్నారు. మాటల్లో కాకుండా అభివృద్ధిని చేతల్లో చేసి చూపించిన ఘనత భూమన అభినయ్‌కు దక్కుతుందన్నారు. మరో 50 ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించిన ప్రణాళిక తిరుపతి భవిష్యత్‌ను మార్చనుందన్నారు. అందరూ అభివృద్ధిని చూసి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి రుణం తీర్చుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. మరింత అభివృద్ధి సాధించాలన్నా, సంక్షేమం కొనసాగాలన్నా మళ్లీ జగనన్నే సీఎం కావాలన్నారు.

ప్రజల వద్దకే పాలన

డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ద్వారా అన్ని ప్రభుత్వ పథకాలు, సేవలు నేరుగా ప్రజల వద్దకు తీసుకొచ్చిన జగనన్నకు అండగా నిలుద్దామన్నారు. మన పిల్లలు ఉన్నత చదువులు చదువుకోవాలనే లక్ష్యంతో అడుగులు వేస్తున్న జగనన్న కావాలా, పిల్లలకు ఇంగ్లీష మీడియం అందకూడదని కుట్రలు పన్నుతున్న చంద్రబాబు కావాలో ఆలోచించుకోవాలన్నారు. మీరు ఆలోచించి వేసే ఓటు మీ పిల్లల భవిష్యత్తును నిర్ణయిస్తుందన్నారు. తిరుపతి నగర అభివృద్ధి కోసం 18 మాస్టర్ ప్లాన్ రోడ్లను తీసుకురావడంతో బాటు, నగరంలోని దాదాపు అన్ని డివిజన్లలో అంతర్గత రోడ్లను అభివృద్ధి చేశామన్నారు. ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ఫ్రీ లెఫ్ట్‌లను తీసుకొచ్చామని చెప్పారు. నాలుగున్నరేళ్లలో మీకు, మీ కుంటుంబానికి, ఈ తిరుపతికి మంచి జరిగి ఉంటే రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలన్నారు. తాము మాటల్లో కాకుండా చేతల్లో అభివృద్ధిని చేసి చూపించామని, అవకాశం ఇస్తే తిరుపతిని మరింత ఉన్నత నగరంగా తీర్చుదిద్దుతామని పేర్కొన్నారు.

వినాయక ఆలయ కుంభాభిషేకంలో తుడా ఛైర్మన్



తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని సత్కరిస్తున్న అర్చకుడు

తిరుపతి రూరల్: మండలంలోని చిగురువాడ పంచాయతీ కొత్తూరులో జరుగుతున్న వినాయకస్వామి ఆలయ కుంభాభిషేకంలో సోమవారం తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పాల్గొన్నారు. ఆయన స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు ఆయనకు ఆలయ కమిటీ పెద్దలు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో సర్పంచ్ ముచ్చెలి ప్రదీప్‌కుమార్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సోమశేఖర్‌రెడ్డి, మునికృష్ణారెడ్డి, సుబ్బరామిరెడ్డి, మునస్వామిరెడ్డి, మునిరెడ్డి పాల్గొన్నారు.

ఉద్యోగులకు మధ్యంతర భృతి ఇవ్వాలి



మాట్లాడుతున్న ఎస్.చిరంజీవి

తిరుపతి ఎడ్యుకేషన్ : 12వ పీఆర్సీ అమలుచేసే వరకు ఉద్యోగులకు 30 శాతం మధ్యంతర భృతి ఇవ్వాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.చిరంజీవి కోరారు. తిరుపతిలోని టీపీపీఎం నగరపాలక ఉన్నత పాఠశాలలో సోమవారం సాయంత్రం ఏపీటీఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడూ కేంద్రం ప్రకటించిన కరువు భత్యం తరహాలో రాష్ట్ర ప్రభుత్వం రెండు విడతలుగా డీఏ ఇవ్వాలని, జీపీఎఫ్ చెల్లింపు అడ్వాన్స్ సరెండర్ లీవ్స్, ఏపీజీఎల్ఐ మెడికల్ బిల్లులు, రిటైర్మెంట్ బెనిఫిట్‌ను త్వరితగతిన చెల్లించాలని కోరారు. 2008లో రిక్రూట్ అయిన ఎంటీఎస్ టీచర్లను రెగ్యులర్ చేయాలని, 2018 జూలై 1 నుంచి 2022 జూలై 1 వరకు మంజూరు చేసిన డీఏ బకాయిలను పదవీ విరమణ చేసిన వారికీ చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్‌కే.బాబు, వెంకటముని, రాష్ట్ర కౌన్సిలర్ మోహన్‌దాస్, గౌరవాధ్యక్షులు నాగూరయ్య, అదనపు కార్యదర్శి సురేష్, కార్యదర్శి కృష్ణ ప్రసాద్, ఆడిట్ సభ్యులు రవీంద్ర పాల్గొన్నారు.

స్పందన ఫిర్యాదులపై నిర్లక్ష్యం వద్దు



స్పందన ఫిర్యాదులపై సమీక్షిస్తున్న కమిషనర్

తిరుపతి తుడా: ప్రజల నుంచి వచ్చే స్పందన ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహించవద్దని తిరుపతి నగర పాలక సంస్థ కమిషనర్ అదితి సింగ్ అధికారులను ఆదేశించారు. ఆమె సోమవారం డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణతో కలిసి డయల్ యువర్ కమిషనర్, స్పందన ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. డయల్ యువర్ కమిషనర్‌కు 10, స్పందనకు 35 సమస్యలపై ఫిర్యాదులు అందాయి. వాటి గురించి కమిషనర్ అధికారులతో సమీక్షించారు. ఆమె మాట్లాడుతూ నగరంలోని మునిసిపల్ పార్కులను శుభ్రంగా వుంచాలని, పార్కుల్లో మరమ్మతులు చేపట్టాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులదేనన్నారు. నిర్లక్ష్యం వహించిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతకుముందు డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ మాట్లాడుతూ మజ్జిగ కాలువ వద్ద 7 ఎకరాల్లో నిర్మిస్తున్న భవనాలకు అనుమతులపై వివరాలు అడిగామని, ఇప్పటి వరకు దీనికి సంబంధించి ఎలాంటి వివరణ ఇవ్వక పోవడం ఏమిటని అధికారులను నిలదీశారు. స్టాండింగ్ కమిటీ సభ్యుడు, 25వ వార్డు కార్పొరేటర్ నరసింహాచారి మాట్లాడుతూ బాలాజీ కాలనీ శ్మశానవాటికలో కర్మక్రియలు నిర్వహించుకునేందుకు భవనాన్ని నిర్మించడంతోపాటు నీటి సౌకర్యం కల్పించాలని కోరారు. రాయలచెరువు రోడ్డు అండర్ రైల్వే బ్రిడ్జ్ వద్ద కస్తూరి బాయ్ సందు, పల్లివీధిని కలుపుతూ ర్యాంపు నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, మునిసిపల్ ఇంజినీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్వేష్ రెడ్డి, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర రెడ్డి, రెవెన్యూ అధికారి సేతుమాధవ్, ప్లానింగ్ అధికారులు శ్రీనివాసులు రెడ్డి, బాలసుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి బస్టాండ్‌లో సెక్యూరిటీని పెంచండి



ఎస్పీతో ఆర్టీసీ అధికారులు చెంగల్‌రెడ్డి, భాస్కర్

తిరుపతి అర్బన్: తిరుపతి సెంట్రల్ బస్టాండ్ నుంచి ప్రయాణించేవారి సంఖ్య రోజు రోజుకూ పెరుగుతోంది. అదే స్థాయిలో పోలీస్ సెక్యూరిటీని పెంచాలని జిల్లా ప్రజా రవాణా అధికారి చెంగల్‌రెడ్డి కోరారు. ఆయన సోమవారం ఎస్పీ మలికగార్గ్‌ను ఎస్పీ కార్యాలయంలో కలిశారు. ఆయన మాట్లాడుతూ తిరుపతి సెంట్రల్ బస్టాండ్ నుంచి రోజు 1.60 లక్షల మంది రాకపోకలు సాగిస్తున్నారని వెల్లడించారు. వేసవిలో ఆర్టీసీ ఆ సంఖ్య పెరిగే అవకాశం ఉందని, చోరీలు జరగకుండా సెక్యూరిటీని పెంచాలని కోరారు. స్పందించిన ఎస్పీ పరిశీలించిన తర్వాత చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. డెప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ భాస్కర్ ఉన్నారు.

అన్ని రంగాల్లోనూ డేటా సైన్స్‌దే ప్రధాన పాత్ర



ఐఎస్‌పీఎస్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న వర్సిటీ అధికారులు

తిరుపతి సిటీ : డేటా సైన్స్ నేడు అన్ని రంగాల్లోనూ ప్రధాన పాత్ర పోషిస్తోందని మహిళా వర్సిటీ వీసీ భారతి తెలిపారు. మహిళా వర్సిటీ, ఇండియన్ సొసైటీ ఫర్ ప్రాబబులిటీ అండ్ స్టాటిస్టిక్స్, ఎస్వీయూ సంయుక్తంగా డేటా సైన్స్‌పై మూడో రోజు అంతర్జాతీయ సదస్సు నిర్వహించారు. వీసీ భారతి మాట్లాడుతూ డేటా సైన్స్ అనేది కంప్యూటర్ సైన్స్, స్టాటిస్టిక్స్, మ్యాథమ్యాటిక్స్‌గా విభజించబడిందన్నారు. ప్రతి రంగంలోనూ డేటా సైన్స్ ప్రాముఖ్యత ఉందన్నారు. ఆరోగ్యం, ఫైనాన్స్, రిటైల్, రవాణా రంగాల్లో డేటా సైన్స్ హవా నడుస్తోందన్నారు. ఇలాంటి అంతర్జాతీయ సదస్సులతో డేటా సైన్స్‌పై విద్యార్థులకు అవగాహన కలుగుతుందని చెప్పారు. ఎస్వీయూ వీసీ శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ తిరుపతిలోని డేటా సైన్స్ సెంటర్ ఏర్పాటు కావడం శుభపరిణామని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుకు ఈ సెంటర్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఎస్వీయూ సైతం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఐఎస్‌పీఎస్‌తో డిప్లొమో కోర్సుల విషయంలో ఒప్పందం కుదుర్చుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. అనంతరం డేటా సైన్స్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఐఎస్‌పీఎస్ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. అన్నామలై యూనివర్సిటీ వీసీ ఆర్ఎం కతిరేశన్, కెనడా మెక్‌గిల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఏఎం మథై, అట్లాంటా నుంచి ప్రొఫెసర్ ఎం సంబంధం, జీఎస్ నటరాజన్, ఎస్ఆర్ శ్రీనివాసులు, ముళీధరన్, ఐఎస్‌పీఎస్ సెంటర్ గౌరవాధ్యక్షులు పి రాజశేఖర్‌రెడ్డి, హెచ్‌వోడీ ఎం శివపార్వతి తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు నిత్యావసర సరుకుల పంపిణీ



తిరుపతి కల్చరల్: కేఎస్ బేతేల్ మినిస్ట్రీస్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు కే.మోజెస్ సుబ్రమణ్యం ఆధ్వర్యంలో సోమవారం బీవీఆర్.రెడ్డి సహకారంతో కొర్లగుంటలోని నవోదయ కాలనీలో ఉన్న నిరుపేద దివ్యాంగులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఇందులో ముఖ్య అతిథిగా ఉయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ తహసున్నీసా బేగం పాల్గొన్నారు. కార్యక్రమంలో నాదముని, పీడబ్ల్యూ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎ.మురళి, రా ష్ట్ర మహిళా నేత సుగుణమ్మ, జిల్లా అధ్యక్షుడు మురళి గౌడ్, కార్యదర్శి శివ, సంపూర్ణమ్మ, గోవర్ధన్ పాల్గొన్నారు.

రేపు గంగమ్మ ఆలయంలో బహిరంగ వేలం

తిరుపతి కల్చరల్: తాతయ్యగుంట గంగమ్మకు భక్తులు సమర్పించే చీరలు, రవిక పీసులు సేకరించడం, అమ్మవారి ఫొటోలు, చైన్లు తదితరాలను ఏడాది పాటు విక్రయించేందుకు బుధవారం బహిరంగ వేలం వేయనున్నట్టు ఈవో మమత తెలిపారు. వేలంలో హక్కులు దక్కించుకున్న వారికి ఈ నెల 21 నుంచి 2025 ఫిబ్రవరి 20వ తేదీ వరకు లీజ్, కౌలు ఉంటుందని తెలిపారు. వివరాలకు ఆలయ కార్యాలయం పని వేళల్లో సంప్రదించాలని సూచించారు.

దళితులపై దౌర్జన్యాలు అరికట్టాలని వినతి



ఎస్పీ మల్లికా గార్గ్‌ను కలిసిన అంబేడ్కర్ యువజన సంఘం నేతలు

తిరుపతి(అలిపిరి): తిరుపతి జిల్లాలో దళితులపై జరుగుతున్న దౌర్జన్యాలను అరికట్టాలని ఆంధ్రప్రదేశ్ అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సి.శివరాజు కోరారు. ఆయన సోమవారం ఆ సంఘం నాయకులతో కలిసి జిల్లా ఎస్పీ మల్లికా గార్గ్‌కు వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ దళితుల భూముల నుంచి మట్టిని, ఇసుకను యథేచ్ఛగా తరలిస్తున్నారని, వారికి కొంతమంది రెవెన్యూ అధికారులు, పోలీసులు అండగా ఉంటున్నారని వాపోయారు. సానుకూలంగా స్పందించిన ఎస్పీ విచారించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సి.శివరాజు, రాష్ట్ర నాయకులు సి.మణి(ఎస్వీ ఆర్ట్స్ కాలేజీ), బాలరాజు(ఇరిగేషన్), సలహాదారులు, రఘురామ్(ఎస్వీయూ), రాయలసీమ రీజియన్ సెక్రటరీ రవికుమార్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

గొల్లపల్లి సిద్ధార్థలో కొలువుల జాతర



ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో కళాశాల ఛైర్మన్ కొండారెడ్డి

తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండలం సీగొల్లపల్లిలోని సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం చెన్నైకి చెందిన ప్రముఖ కోర్ కంపెనీ టీవీఎస్ సుందరం ఫిన్‌కార్ప్ లిమిటెడ్ సంస్థ క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించింది. కళాశాలలో బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్న మెకానికల్, ఈఈఈ, ఈసీఈ విద్యార్థులకు వివిధ అంశాలపై పరీక్షలు నిర్వహించారు. అత్యుత్తమ ప్రతిభ చూపిన 101 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేసినట్లు ప్రిన్సిపాల్ రాజశేఖర్ తెలిపారు. వారికి రూ.2.25 లక్షల వార్షిక వేతనం ఉంటుందని తెలిపారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను కళాశాల ఛైర్మన్ వై.కొండారెడ్డి, కార్యదర్శి ఆనందరెడ్డి, వైస్ ఛైర్మన్ విజయ్‌రెడ్డి, ప్లేస్‌మెంట్స్ డైరెక్టర్ స్వామినాథ్ అభినందించారు.

ఆక్రమణలను తొలగిస్తాం

తిరుపతి రూరల్: తుమ్మలగుంట పరిధిలోని స్వామీ హథీరాంజీ మఠం భూముల్లోని ఆక్రమణలను తొలగిస్తామని మఠం ఫిట్ పర్సన్ కె.రమేష్ నాయుడు తెలిపారు. ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కొందరు మఠం భూములను ఆక్రమించి ప్లాట్స్‌గా విక్రయిస్తున్నారని ఆరోపించారు. ఈనెల 15న రెవెన్యూ, మఠం అధికారులు ప్రహరీ గోడలను తొలగించినట్టు తెలిపారు. అయినా నిర్మాణాలను కొనసాగిస్తుండడంతో సోమవారం తహసీల్దార్ మహబూబ్ చాంద్, మఠం ఏఈవో శ్రీనివాసులు రెడ్డి మఠం భూములను పరిశీలించినట్టు వెల్లడించారు. ఆక్రమణదారులు వారితో వాగ్వాదానికి దిగారని తెలిపారు. వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

క్లుప్తంగా

ఘనంగా కుంభాభిషేకం



విశేష అలంకరణలో స్వామివారు

చంద్రగిరి: స్థానిక ఆర్ఎఫ్ రోడ్డులో వెలసిన శ్యామలాంబ సమేత మల్లేశ్వర స్వామి ఆలయ త్రయాహ్నిక జీర్ణోద్ధరణ కుంభాభిషేక మహోత్సవం సోమవారం వైభవంగా చేపట్టారు. ఉదయం స్వామి, అమ్మవార్లతో పాటు గణపతి, సుబ్రమణ్య, దక్షిణామూర్తి ఉత్సవమూర్తులకు నాడీ సంధాన, కళాన్యాస హోమాలు చేశారు. మేష లగ్నంలో ప్రాణప్రతిష్ట, మహా పూర్ణాహుతి, కలశ ఉద్వాసన, మహా కుంభాభిషేకం చేపట్టారు. తదుపరి మూలమూర్తికి పంచామృత అభిషేకం, పంచదర్శనం, అర్చన, మహా మంగళహారతి ఇచ్చారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకుడు శివకుమార్ శర్మ, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సుబ్బరామయ్య కుటుంబానికి పరామర్శ



సుబ్బరామయ్య కుటుంబానికి నగదు ఇస్తున్న మహేంద్రరెడ్డి, రాజేష్, వెంకటకృష్ణ

రామచంద్రాపురం: మండలంలోని కమ్మపల్లి పంచాయతీ దేశూరికండ్రిగ హరిజనవాడకు చెందిన లంకిపల్లి సుబ్బరామయ్య సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న పీహెచ్‌సీ కమిటీ చైర్మన్ మహేంద్రరెడ్డి, ఎంపీటీసీ రాజేష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెంకటకృష్ణ గ్రామానికి చేరుకున్నారు. ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శి మృతుని దహన క్రియల నిమిత్తం ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పంపిన రూ.5 వేలు అందజేశారు.

గొల్లపల్లి సిద్ధార్థలో కొలువుల జాతర



ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో కళాశాల చైర్మన్ కొండారెడ్డి

తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండలం సీగొల్లపల్లిలోని సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం చెన్నైకి చెందిన ప్రముఖ కోర్ కంపెనీ టీవీఎస్ సుందరం ఫిన్‌కార్ప్ లిమిటెడ్ సంస్థ క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించింది. కళాశాలలో బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్న మెకానికల్, ఈఈఈ, ఈసీఈ విద్యార్థులకు వివిధ అంశాలపై పరీక్షలు నిర్వహించారు. అత్యుత్తమ ప్రతిభ చూపిన 101 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేసినట్లు ప్రిన్సిపాల్ రాజశేఖర్ తెలిపారు. వారికి రూ.2.25 లక్షల వార్షిక వేతనం ఉంటుందని తెలిపారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను కళాశాల చైర్మన్ వై.కొండారెడ్డి, కార్యదర్శి ఆనందరెడ్డి, వైస్ చైర్మన్ విజయ్‌రెడ్డి, ప్లేస్‌మెంట్స్ డైరెక్టర్ స్వామినాథ్ అభినందించారు.

రేపు గంగమ్మ ఆలయంలో బహిరంగ వేలం

తిరుపతి కల్చరల్: తాతయ్యగుంట గంగమ్మకు భక్తులు సమర్పించే చీరలు, రవిక పీసులు సేకరించడం, అమ్మవారి ఫొటోలు, చైన్లు తదితరాలను ఏడాది పాటు విక్రయించేందుకు బుధవారం బహిరంగ వేలం వేయనున్నట్టు ఈవో మమత తెలిపారు. వేలంలో హక్కులు దక్కించుకున్న వారికి ఈ నెల 21 నుంచి 2025 ఫిబ్రవరి 20వ తేదీ వరకు లీజ్, కౌలు ఉంటుందని తెలిపారు. వివరాలకు ఆలయ కార్యాలయం పని వేళల్లో సంప్రదించాలని సూచించారు.

మఠం భూముల్లో ఆక్రమణలను తొలగిస్తాం

తిరుపతి రూరల్: తుమ్మలగుంట పరిధిలోని స్వామీ హథీరాంజీ మఠం భూముల్లోని ఆక్రమణలను పూర్తిగా తొలగిస్తామని మఠం ఫిట్ పర్సన్ కె.రమేష్‌నాయుడు తెలిపారు. ఆయన సోమవారం సాయంత్రం ఒక ప్రకటన విడుదల చేశారు. కొందరు మఠం భూములను ఆక్రమించి ప్లాట్స్‌గా విక్రయించి అక్రమ భూదందా చేస్తున్నారని ఆరోపించారు. ఈ నెల 15వ తేదీన రెవెన్యూ, మఠం అధికారులు సంయుక్తంగా ప్రహరీ గోడలను తొలగించినట్టు పేర్కొన్నారు. అయినా కూడా చాలా మంది నిర్మాణాలను కొనసాగిస్తున్నారనే సమాచారంతో సోమవారం తిరుపతి రూరల్ తహసీల్దార్ మహబూబ్ చాంద్, మఠం సహాయ కార్యనిర్వహణాధికారి శ్రీనివాసులురెడ్డి మఠం భూములను పరిశీలించినట్టు వెల్లడించారు. ఆ సమయంలో ఆక్రమణదారులు వారిని అడ్డుకోవడమే కాకుండా వాగ్వాదానికి దిగారని తెలిపారు. మఠం భూములను ఆక్రమించి నిర్మాణాలు కొనసాగిస్తే వాటిని కూల్చివేసి, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మఠం భూములను దొంగదారిలో విక్రయించి సామాన్యులను మోసం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

చరిత్రలో నిలిచేలా సంక్షేమం, అభివృద్ధి





మాట్లాడుతున్న ఎంపీపీ వేముల యశోద, ఎంపీపీని సత్కరిస్తున్న వైస్ ఎంపీపీ మాధవరెడ్డి, ఎంపీడీవో రమేష్‌బాబు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు

- తిరుపతి రూరల్‌లో లబ్ధిదారులకు రూ.884 కోట్ల లబ్ధి
- రూ.352 కోట్లతో అభివృద్ధి పనులు
- ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ మోహిత్‌రెడ్డి సహకారంతోనే...
- మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ వేముల యశోద
- హాజరుకాని అధికారులకు నోటీసులు

తిరుపతి రూరల్: చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి నాయకత్వంలో, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆధ్వర్యంలో తిరుపతి రూరల్ మండలంలో చరిత్రలో నిలిచిపోయేలా సంక్షేమ ఫలాలు, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టినట్టు ఎంపీపీ వేముల యశోద కొనియాడారు. తిరుపతి రూరల్ ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొట్టమొదటిసారి సమావేశానికి హాజరైన ఎంపీపీని వైస్ ఎంపీపీ మాధవరెడ్డి, ఎంపీడీవో రమేష్‌బాబు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు ఘనంగా సత్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ మోహిత్‌రెడ్డి నాయకత్వంలో మండలానికి రూ.1,237 కోట్ల నిధులు మంజూరు చేశారని తెలిపారు. ఇందులో రూ.884 కోట్లను నేరుగా లబ్ధిదారుల అకౌంట్లలోనే జమ చేశారని, మరో రూ.224 కోట్లను పరోక్ష పద్ధతిలో అర్హులైన లబ్ధిదారులకు అందజేసినట్టు చెప్పారు. మండల చరిత్రలో ఇదో రికార్డు అన్నారు. సంక్షేమంతో పాటు అభివృద్ధిలోనూ రాష్ట్రంలోనే తిరుపతి రూరల్ మండలాన్ని అగ్రస్థానంలో నిలిపిన ఘనత తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి దక్కిందన్నారు. మోహిత్‌రెడ్డి ఆధ్వర్యంలో చరిత్రను తిరగరాసేలా రూ.352.77 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. రూ.80 కోట్లతో 863 సీసీరోడ్లు వేసినట్లు చెప్పారు. తాగునీటి సమస్య పరిష్కారం కోసం రూ.29.19 కోట్లతో బోర్లు, పంపుసెట్లు, పైపులైన్లు, నీటి కొలాయిలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మండలాన్ని అభివృద్ధి చేసిన చెవిరెడ్డి కుటుంబానికి ప్రజలందరూ కృతజ్ఞతలు తెలుపుతున్నారని వెల్లడించారు.

మోహిత్‌రెడ్డికి సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ధన్యవాదాలు

అడిగిన వెంటనే తిరుపతి–పచ్చికాపలం రోడ్డు నిర్మాణం కోసం రూ.10 కోట్లు మంజూరు చేసి పనులు ప్రారంభించిన తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి సర్పంచ్‌లు, ఎంపీటీసీలు కృతజ్ఞతలు తెలిపారు. గత సమావేశంలో రోడ్డు దుస్థితిపై వేదాంతపురం సర్పంచ్ చెరుకుల జనార్ధన్‌యాదవ్ నాడు ఎంపీపీ హోదాలో సమావేశానికి హాజరైన మోహిత్‌రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఆయన వెంటనే నిధులు మంజూరు చేయించి 15 రోజుల్లోనే పనులను ప్రారంభించారు.

హాజరుకాని అధికారులపై ఆగ్రహం

మండల సర్వసభ్య సమావేశానికి తిరుపతి రూరల్, తిరుచానూరు పోలీస్ అధికారులతో పాటు, ఆర్ అండ్ బీ, ఆర్టీసీ, ఫారెస్ట్, ఎక్సైజ్‌శాఖాధికారులు సైతం హాజరుకాలేదు. ముఖ్యమైన సమావేశానికి సైతం అధికారులు రాకపోవడంపై ఎంపీటీసీలు, సర్పంచ్‌లు ఆగ్రహం వ్యక్తం చేశారు. వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో హాజరుకాని అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తామని ఎంపీడీవో రమేష్‌బాబు తెలిపారు. సమావేశంలో రూరల్ వైస్ ఎంపీపీ విడుదల మాధవరెడ్డి, జెడ్పీటీసీ రత్నమ్మ, అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

వినాయక ఆలయ కుంభాభిషేకంలో తుడా చైర్మన్



తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని సత్కరిస్తున్న అర్చకుడు

తిరుపతి రూరల్: మండలంలోని చిగురువాడ పంచాయతీ కొత్తూరులో జరుగుతున్న వినాయకస్వామి ఆలయ కుంభాభిషేకంలో సోమవారం తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పాల్గొన్నారు. ఆయన స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు ఆయనకు ఆలయ కమిటీ పెద్దలు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో సర్పంచ్ ముచ్చెలి ప్రదీప్‌కుమార్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సోమశేఖర్‌రెడ్డి, మునికృష్ణారెడ్డి, సుబ్బరామిరెడ్డి, మునస్వామిరెడ్డి, మునిరెడ్డి పాల్గొన్నారు.

నడవలూరులో గడప గడపకూ మన ప్రభుత్వం



వైఎస్సార్‌సీపీ నాయకులతో మండల ఇన్‌చార్జి నల్లందుల సుధాకర్‌రెడ్డి, చెవిరెడ్డి ధ్యానేష్ రెడ్డి

రామచంద్రాపురం: ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సోదరుని కుమారుడు చెవిరెడ్డి ధ్యానేష్ రెడ్డి సోమవారం మండల ఇన్‌చార్జి నల్లందుల సుధాకర్ రెడ్డితో కలిసి నడవలూరు పంచాయతీ నడవలూరు హెచ్‌డబ్ల్యూ, ఆదిఆంధ్రవాడ, రంగారెడ్డి కండ్రిగలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. వారికి ప్రతి గడపలోనూ మహిళలు మంగళ హారతి పట్టి ఘనంగా స్వాగతం పలికారు. వారు ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల జాబితాను లబ్ధిదారులకు అందజేసి జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఢిల్లీరాణి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచి గణపతిరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, పంచాయతీ కన్వీనర్ గంగరామి రెడ్డి, నాయకులు ఈశ్వర్‌రెడ్డి, యోగానందరెడ్డి, మహేంద్రరెడ్డి, యశ్వంత్, భాస్కర్ రాయల్, పుష్పకాంత్‌రెడ్డి, మురళి పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ జెండాను ధ్వంసం చేసినవారిని శిక్షించాలి





దుండగులు ధ్వంసం చేసిన వైఎస్సార్‌సీపీ దిమ్మె, నిరసన ర్యాలీ చేస్తున్న సర్పంచ్ డీవీ రమణ, గ్రామస్తులు

తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండలం సాయినగర్ పంచాయతీలో వైఎస్సార్ సీపీ జెండా దిమ్మెను, శిలా ఫలకాన్ని ధ్వంసం చేసిన రౌడీ మూకలను కఠినంగా శిక్షించాలని సర్పంచ్ డీవీ రమణ డిమాండ్ చేశారు. సాయినగర్ పంచాయతీలోని గంగమ్మ ఆలయం సమీపంలో ఏర్పాటు చేసిన వైఎస్సార్‌సీపీ దిమ్మెను, శిలాఫలకాన్ని కొందరు రౌడీమూకలు ఆదివారం తెల్లవారుజామున ధ్వంసం చేశారు. వారి చర్యలను నిరసిస్తూ గ్రామస్తులు సోమవారం సర్పంచ్ రమణ ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు. ప్రశాంతంగా ఉండే పంచాయతీలో కొందరు రౌడీ మూకలు రాజకీయ అల్లర్లను సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని, వారిపై రౌడీషీట్ ఓపెన్ చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. కావాలనే అల్లర్లు చేస్తున్నారని పంచాయతీ నుంచి తరిమి కొడతామని హెచ్చరించారు. రానున్న రోజుల్లో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సోమశేఖర్‌రెడ్డి, లింగేశ్వరనగర్ సర్పంచ్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

మార్చి 9 నుంచి తొండమాన్‌పురం వెంకన్న బ్రహ్మోత్సవాలు

తిరుపతి(అలిపిరి): శ్రీకాళహస్తి మండలం తొండమాన్‌పురంలో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో మార్చి 9 నుంచి 17వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్టు టీటీడీ ఈవో ఏవీ ధర్మారెడ్డి తెలిపారు. మార్చి 8వ తేదీ సాయంత్రం 6 గంటలకు అంకురార్పణ, 9న ఉదయం 7 నుంచి 8 గంటల మధ్య ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. రాత్రి శేష వాహన సేవ నిర్వహిస్తారు. రోజూ రాత్రి 7 నుంచి 8.30 గంటల వరకు వాహన సేవలు ఉంటాయన్నారు. మార్చి 10న హంస వాహనం, 11న సింహ వాహనం, 12న హనుమంత వాహనం, 13న సాయంత్రం కల్యాణం, రాత్రి గరుడ సేవ, 14న గజ వాహనం, 15న చంద్రప్రభ వాహనం, 16న ఉదయం తిరుచ్చి, రాత్రి అశ్వ వాహన సేవలు ఉంటా యని వెల్లడించారు. 17న ఉదయం 9 నుంచి 11 గంటల వరకు చక్రస్నానం, సాయంత్రం 6.30 నుంచి రాత్రి 8 గంటల వరకు ధ్వజావరోహణం, 18 సాయంత్రం పుష్పయాగం ఉంటుందని చెప్పారు.

విద్యార్థులు చిన్నతనం నుంచే గణితంపై పట్టు సాధించాలి



మాట్లాడుతున్న ఎంఈవో బాబ్జీ

పాకాల: విద్యార్థులు చిన్నతనం నుంచే గణితంపై పట్టు సాధించాలని ఎంఈవో బాబ్జీ తెలిపారు. దామలచెరువు జెడ్పీ హైస్కూల్‌లో సోమవారం మూడు మండలాల గణిత ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ గణితం పట్ల ఉండే భయాన్ని పోగట్టినప్పుడే విద్యార్థుల ఎదుగుదల ఉంటుందన్నారు. ప్రతి నిత్యం సమాజంలో జరిగే విషయాలను ఎప్పటికప్పుడు విద్యార్థులకు తెలిపి, తప్పు, ఒప్పులను తెలియజేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఎంఈవో–2 లింగయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న గోరుముద్ద కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయాలన్నారు. అలాగే విద్యార్థుల హాజరును ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయాలని, ప్రతిరోజూ విద్యార్థుల వర్క్ బుక్కులను సరి చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంలు నాగరాజు, సంయుక్త కార్యదర్శులు విజయ మోహన్ రెడ్డెప్ప, వెంకటస్వామి, సీఆర్పీలు శ్రీనివాసులు, మునికృష్ణ పాల్గొన్నారు.

చేసిన మేలును గుర్తించి ఆశీర్వదించండి



పిచ్చినాయుడుపల్లి హరిజనవాడలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి

చంద్రగిరి: చేసిన మేలును గుర్తించి వైఎస్సార్ సీపీని మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుమారుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి తెలిపారు. ఆయన సోమవారం ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి, సర్పంచ్ ముండ్లపూడి భాస్కర్ రెడ్డితో కలిసి చంద్రగిరి మండలం పిచ్చినాయుడు పల్లిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకుముందు గ్రామస్తులు హర్షిత్‌రెడ్డికి గ్రామ శివారులో హారతులు పట్టి సాదరంగా ఆహ్వానించి గజమాలతో సత్కరించారు. హర్షిత్‌రెడ్డి గ్రామ దేవతలకు పూజలు చేశారు. అనంతరం ప్రతి గడపకూ వెళ్లి వారు పొందిన సంక్షేమ పథకాల లబ్ధిని వివరించి జాబితా అందజేశారు. వారితో మాట్లాడి సమస్యల గురించి ఆరా తీశారు. ఆయన మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన అభివృద్ధి, జగనన్న ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను గుర్తు చేశారు. గ్రామాల్లో రాజకీయ కక్షలకు అవకాశం లేకుండా అందరినీ సమానంగా చూసిన ఎమ్మెల్యే చెవిరెడ్డి తీరుపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని మరోసారి ఆశీర్వదిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ చిల్లకూరి యుగంధర్ రెడ్డి, సర్పంచ్ ముండ్లపూడి భాస్కర్ రెడ్డి, పార్టీ డివిజన్ అధ్యక్షులు పసల నాగరాజు, కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు కోళత్తూరు లోకేశ్వర్ రెడ్డి, ఎంపీటీలు మాధవరెడ్డి, బుల్లెట్ చంద్రమౌళిరెడ్డి, ఆర్ఎస్ మస్తాన్, మట్టా మధుసూదన్ రెడ్డి, వెంకటయ్య, వార్డు సభ్యులు శివ, సురేష్, వజ్ర, చిన్ని, నాయకులు తహీర్ బాష, సుధాకర్, రాజా, హరికృష్ణ, ప్రభాకర్, మునికృష్ణయ్య, వాసు, సుధ, ఏలుమలై, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ రహదారులకు మహర్దశ



దిగవూరు పంచాయతీలో చేపట్టిన తారు రోడ్డు



చిట్టేచెర్ల పంచాయతీలో రోడ్డు పనులను పరిశీలిస్తున్న డీఈ ప్రభాకర్‌రెడ్డి

భాకరాపేట: చిన్నగొట్టిగల్లు మండలంలోని గ్రామీణ రహదారులకు తుడా నిధులతో మహర్దశ లభించిందని పంచాయతీ రాజ్ తిరుపతి డివిజన్ ఇంజినీర్ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఆయన సోమవారం చిట్టేచెర్ల, దిగవూరు పంచాయతీల్లో జరుగుతున్న తారురోడ్డు పనులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ తుడా చైర్మన్ మోహిత్‌రెడ్డి, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని గ్రామీణ రహదారులను తారు రోడ్లుగా మార్పు చేసి అభివృద్ధికి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. మండలంలోని 13 పంచాయతీల్లో ప్రతి గ్రామానికీ తారు రోడ్డు నిర్మాణాలు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో ఏఈ రాజాజీ, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు ఇంద్రకుమార్, గౌతమ్, హేమలత తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా ఛత్రపతి శివాజీ మహారాజ్ శోభాయాత్ర



శోభాయాత్రలో మరాఠ సేవా సంఘం ప్రతినిధులు

తిరుపతి కల్చరల్: ఛత్రపతి శివాజీ మహారాజ్ మరాఠ సేవా సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి నగరంలో శివాజీ మహారాజ్ చిత్రపటంతో శోభాయాత్ర చేపట్టారు. రామచంద్ర పుష్కరిణి నుంచి ప్రారంభమైన శోభాయాత్ర ఎన్టీఆర్ సర్కిల్, ప్రకాశం రోడ్డు, నాలుగు కాళ్ల మండపం, పాత మున్సిపల్ ఆఫీస్, వీవీ మహల్ రోడ్డు, రామకృష్ణ డీలక్స్ మీదుగా తిరిగి రామచంద్ర పుష్కరిణి వరకు సాగింది. పిల్లలు ఛత్రపతి శివాజీ వేషధారణలో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ సలహాదారుడు ఎస్.వెంకట్రావు, అధ్యక్షుడు ఎం.మదన, కార్యదర్శి జాజం సుబ్రమణ్యం, ఉపాధ్యక్షుడు ఎస్.శ్రీనివాసరావు, కోశాధికారి యోగేశ్వర్‌రావు, మరాఠ వెంకట సోమాజిరావు, ఎస్.ఎర్రమరావు, హరిణి, చంద్రశేఖర్‌రావు, హేమంత్ రావు తదితరులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లోనూ డేటా సైన్స్‌దే ప్రధాన పాత్ర



ఐఎస్‌పీఎస్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న వర్సిటీ అధికారులు

తిరుపతి సిటీ : డేటా సైన్స్ నేడు అన్ని రంగాల్లోనూ ప్రధాన పాత్ర పోషిస్తోందని మహిళా వర్సిటీ వీసీ భారతి తెలిపారు. మహిళా వర్సిటీ, ఇండియన్ సొసైటీ ఫర్ ప్రాబబులిటీ అండ్ స్టాటిస్టిక్స్, ఎస్వీయూ సంయుక్తంగా డేటా సైన్స్‌పై మూడో రోజు అంతర్జాతీయ సదస్సు నిర్వహించారు. ఇందులో వీసీ భారతి, ఎస్వీయూ వీసీ శ్రీకాంత్‌రెడ్డి ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ డేటా సైన్స్ అనేది కంప్యూటర్ సైన్స్, స్టాటిస్టిక్స్, మ్యాథమ్యాటిక్స్‌గా విభజించబడిందన్నారు. ఆరోగ్యం, ఫైనాన్స్, రిటైల్, రవాణా రంగాల్లో డేటా సైన్స్ హవా నడుస్తోందన్నారు. ఇలాంటి సదస్సులతో డేటా సైన్స్‌పై విద్యార్థులకు అవగాహన కలుగుతుందని చెప్పారు. ఎస్వీ యూ వీసీ శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ తిరుపతిలోని డేటా సైన్స్ సెంటర్ ఏర్పాటు కావడం శుభపరిణామ ని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుకు ఈ సెంటర్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఎస్వీయూ సైతం ఐఎస్‌పీఎస్‌తో డిప్లొమో కోర్సుల విషయంలో ఒప్పందం కుదుర్చుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. అనంతరం డేటా సైన్స్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఐఎస్‌పీఎస్ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. అన్నామలై యూనివర్సిటీ వీసీ ఆర్ఎం కతిరేశన్, కెనడా మెక్‌గిల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఏఎం మత్తై, అట్లాంటా నుంచి ప్రొఫెసర్ ఎం సంబంధం, జీఎస్ నటరాజన్, ఎస్ఆర్ శ్రీనివాసులు, మురళీధరన్, ఐఎస్‌పీఎస్ సెంటర్ గౌరవాధ్యక్షులు పి.రాజశేఖర్‌రెడ్డి, హెచ్‌వోడీ ఎం శివపార్వతి తదితరులు పాల్గొన్నారు.

గణిత శాస్త్ర మెళకువలపై జాతీయ సదస్సు

తిరుపతి సిటీ : జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం గణితశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో హ్యాండ్స్ ఆన్ ఎక్స్‌పీరియన్స్ ఇన్ మ్యాథ్‌మ్యాటికల్ టెక్నిక్స్ అండ్ కాంపిటేషనల్ టూల్స్ అనే అంశంపై సోమవారం జాతీయ సదస్సు నిర్వహించారు. ఇందులో టీటీడీ డీఈవో ఎం భాస్కర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. గణిత శాస్త్రంలోని మెళకువలు విద్యార్థులకు ఎంతో అవసరమని, ఇలాంటి సదస్సులు వారి మెదడుకు పదను పెట్టేందుకు దోహదపడతాయన్నారు. అనంతరం ఆయన ఫండమెంటల్ కాన్సెప్ట్ ఆఫ్ ఫ్లూయిడ్ డైనమిక్స్, ఫార్ములేషన్ త్రూ మ్యాట్‌లాబ్ సాఫ్ట్‌వేర్‌పై పలు అంశాలను వివరించారు.